

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




Voice of the leader

వైసీపీ గుండాలు అరాచకాలు చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? రాష్ట్రంలో దిగజారిన శాంతి భద్రతల పరిస్థితికి మాచర్ల సంఘటన అద్దం పడుతుంది.



వాతావరణం

31° 24°-32° గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

| సోమ | మంగళ | బుధ |
|---|---|---|
| 30° | 31° | 31° |

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# వైసీపీ దమనకాండ

## మాచర్లలో హైటెన్షన్

పల్నాడులో విషరాజకీయం పురివిప్పింది. తెలుగుదేశం పార్టీ శ్రేణులపై అధికారపార్టీ నాయకులు దమనకాండ సాగించారు. గృహాలకు, వాహనాలకు నిప్పుపెట్టడం తో పాటు కర్రలు, రాడ్లు, రాళ్లు, సీసాలతో దాడులకు తెగబడ్డారు. పలువురికి గాయాలయ్యాయి. మాచర్ల నియోజకవర్గ టీడిపి ఇంచార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఇల్లు, పార్టీ కార్యాలయం అగ్నికి ఆహుతి అయ్యాయి. మరో ఇరువురు టిడిపి నాయకుల ఇళ్ళు కాలిబూడిదయ్యాయి. బ్రహ్మారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి

> వైసీపీ అకృత్యాలు రోజురోజుకు శ్రుతి మించుతున్నాయి. నడిరోడ్డుపై టిడిపి శ్రేణులపై వైసీపీ కార్యకర్తలు మరోసారి దాడికి తెగబడ్డారు. వైసీపీ శ్రేణులు స్వైర విహారం చేయడంతో మాచర్లలో భయానక వాతావరణం నెలకొంది.

గుంటూరు తరలించారు. మాచర్ల సంఘటనపై టిడిపి అధినేత చంద్రబాబు సీరియస్ అయ్యారు. పోలీసు వైఫల్యం కారణంగానే సంఘటన జరిగిందన్నారు. పార్టీ శ్రేణులు మాచర్ల వెళ్లాల్సిందిగా ఆదేశించారు.

టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్, పార్టీ అధ్యక్షుడు అచ్చన్నాయుడులు సంఘటనను ఖండించారు. జిల్లా వ్యాప్తంగా టిడిపి నాయకులు అందర్నీ పోలీసులు గృహనిర్బంధం చేశారు.

పోలీసు వలయాన్ని ఛేదించుకొని మాచర్ల వెళ్లేందుకు ప్రయత్నించిన నక్కా ఆనందబాబు, ధూళిపాళ నరేంద్రలను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని కలిసేందుకు వచ్చిన పార్టీ శ్రేణులను నిలువరించారు.

అధికార పార్టీ నాయకులు పోలీసుల సహకారంతో ఈ దమనకాండకు పాల్పడ్డారని టిడిపి నేతలు ధ్వజమెత్తారు. రెండేళ్ల క్రితం స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఇదే తరహా పరిణామాలు చోటు చేసుకున్నాయి. పట్టపగలే నడిరోడ్డుపై టిడిపి నాయకులపై దాడి జరిగింది.

ఆ సంఘటనకు సంబంధించి ఇప్పటికీ చర్యలు లేకపోవటంతో పునరావృతం అయ్యాయని టిడిపి నాయకులు చెబుతున్నారు.

LISTEN WATCH

### అభిప్రాయం

టెండర్ల విషయంలో న్యాయ సమీక్ష విధానం అమలవుతుందని భావిస్తున్నారా?



| లేదు | అవును | చెప్పలేం |
|---|---|---|
| 91% | 5% | 4% |

రేపటి ప్రశ్న : అభద్రతా భావంతోనే వైసీపీ శ్రేణులు టిడిపిపై దాడులు చేస్తున్నాయా?

### చైతన్య దీపిక



ఒకే, థాంక్స్!

# ఢిల్లీలో అమరావతి రైతుల ధర్నా

ఏపీ రాజధానిగా అమరావతినే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆ ప్రాంత రైతులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శనివారం నిరసన చేపట్టారు. ఉద్యమాన్ని ప్రారంభించి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా దేశ రాజధానిలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రైతులు నిర్ణయించారు. ఆ మేరకు ప్రత్యేక రైలులో ఢిల్లీ చేరుకుని జంతర్ మంతర్ వద్ద ధర్నాకు దిగారు. టిడిపి, కాంగ్రెస్, జనసేన, సిపిఐ నేతల మద్దతు పలికారు. సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, తెలుగుదేశం ఎంపీలు గల్లా జయదేవ్, రామ్మోహన్ నాయుడు, ఏఐసిసి కార్యదర్శి జేడీ శీలం, వైసీపీ ఎంపీ రఘురామకృష్ణ రాజు, తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, జనసేన నేత హరి ప్రసాద్ తదితరులు సంఘీభావం తెలిపారు.

### కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

రాష్ట్రీయం పేజీ 7



ఢిల్లీలో అమరావతి రైతుల నిరసన

ప్రజావాణి పేజీ 9



మాచర్ల అవినీతికి అడ్డాగా మారింది: పయ్యావుల

జాతీయం పేజీ 11



ఉక్రెయిన్‌కు దౌత్య పరిష్కారం:మోది

ప్రపంచం పేజీ 12



ముస్లింల సంక్షేమం చంద్రబాబుతోనే: కువైట్ విభాగం

చైతన్యరథం
https://www.telugudesam.org/

అవినీతి పాలనకు అంతిమ రోజులు దగ్గరపడ్డాయి. వైసిపి ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోంది. నిత్యావసరాల ధరల పెంపులో వైసీపీ ప్రభుత్వం రాకెట్‌తో పోటీపడుతోంది.

- గుండా లక్ష్మీదేవి, మాజీ ఎమ్మెల్యే, శ్రీకాకుళం



తెలుసుకోండి

దమ్ముందా?

## రౌడీయిజంతో టీడిపి జోరును ఆపగలరా?

అడుగడుగునా భారత రాజ్యాంగ నియమావళికి తూట్లు పొడుస్తూ, ఫ్యాక్షన్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా వైసిపి ప్రభుత్వ పాలన సాగుతుందని. మా పాలన ఇలానే ఉంటుందనే విధంగా పల్నాడు జిల్లా మాచర్లలో శుక్రవారం జరిగిన సంఘటనే కారణమని కురుపాం పరిశీలకులు గంటా నూకరాజు విమర్శించారు. చంద్రబాబు రూపొందించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రజల మనసులను తాకిందన్నారు.

విజ్ఞప్తి

## వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించాలి

డుంబ్రిగుడ మండలంలోని కితలంగి పంచాయతీ పరిధి బైరోగుడ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడిపి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గొల్లోరి ప్రసాద్ పాల్గొన్నారు. ఇంటింటి కెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ హాయంలో ఒక్క గ్రామం కూడా అభివృద్ధి జరగలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించాలని ఆయన కోరారు.

డిమాండ్

## ధాన్యాన్ని ప్రభుత్వం కొనాల్సిందే

కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలంలోని తాడికొండ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి శుక్రవారం చేపట్టారు. ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ కురుపాం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి హాజరయ్యారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక నిత్యావసర ధరలు పెరిగాయని, రైతుల దగ్గర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయటం లేదని, తాడికొండ పంచాయతీలో రోడ్లను నిలిపేసిందన్నారు.



# టిడిపి ప్రభుత్వం రాగానే అన్న క్యాంటీన్లు తెరిపిస్తాం

- ఆదరణ పథకం పునరుద్ధరిస్తాం
- మాడుగుల ఇన్‌చార్జి పీవీజీ కుమార్

మాడుగుల నియోజవర్గం కే కోటపాడు మండలం ఫైడంపేట గ్రామంలో శుక్రవారం రాత్రి కే కోటపాడు మండల పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి. రచ్చబండ నిర్వహించారు. ముఖ్య అతిథిగా నియెజకవర్గం పరిశీలకులు లొడగల కృష్ణ పాల్గొన్నారు. మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పీవీజీ కుమార్ మాట్లాడుతూ ఈ దుర్మార్గపు ప్రభుత్వం రాగానే చంద్రబాబు ప్రారంభించిన అన్న క్యాంటీన్లు ఎత్తివేసారన్నారు. మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వైసిపి ప్రభుత్వం మూసివేసిన అన్న క్యాంటీన్లు వెంటనే తిరిగి మండలానికి ఒకటి ప్రారంభించనున్నట్లు చంద్రబాబు నాయుడు తెలియజేశారని అన్నారు. అంతే కాకుండా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అనుగుణంగా ఆదరణ పథకం పెట్టి పనిముట్లు అందిస్తే ఆ పథకాన్ని కూడా ఈ దుర్మార్గపు ప్రభుత్వం రాగానే తీసివేసిందని చెప్పారు. ఈ వైసిపి పాలనలో మహిళలకు రక్షణ లేదని ఆరోపించారు. రాష్ట్రంలో పేదలు ఆకలి కేకలకు సీఎం జగనే కారణమన్నారు.

# వైసిపి పాలనలో గిరిజనులకు ఒరిగిందేమీ లేదు: భూదేవి

పాలకొండ నియోజకవర్గం, సీతంపేట. మండలంలోని కీసరజోడు పంచాయతీ పరిధిలో ఉన్న దిబ్బగూడ, బొక్కుడు గూడ, వెదుళ్ళవలస, కీసరజోడుల్లో నారీశక్తి అవార్డు గ్రహీత, టిడిపి నాయకురాలు పడాల భూదేవి పర్యటించారు. ఈ సందర్భంగా ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. మూడున్నరేళ్ల వైసిపి పాలనలో గిరిజనులకు ఒరిగిందేమీ లేదన్నారు. అర్థాంతరంగా నిలిచిన ఇళ్ల నిర్మాణాలు చూస్తుంటే బాధనిపిస్తోందన్నారు. ఇసుక కొరత, నిర్మాణ సామాగ్రి ధరల పెరుగుదలతో గిరిజనులు ఇళ్లు కట్టుకోలేక పోతున్నారన్నారు.

ఇదేం పాలన

## గిరిజనాభివృద్ధి వెనక్కి వెళ్లింది

విద్య, ఉపాధి కుంటుపడటంతో గిరిజనాభివృద్ధి మళ్ళీ వెనక్కి వెళ్లిందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని భూదేవి అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తే చంద్రబాబు సీఎం అవుతారని, అప్పుడు అభివృద్ధి చేసుకోవచ్చన్నారు.



## 'రాజధాని అమరావతి' నినాదంతో ఢిల్లీలో రైతుల నిరసన

తెలుగుజాతి భవిష్యత్తు కోసం, రాష్ట్ర ఏకైక రాజధాని కోసం అమరావతి రైతులు ఢిల్లీలో చేపడతున్న నిరసనకు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలని, తెలుగు శక్తి అధ్యక్షుడు బి. వి. రామ్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 17, 18, 19 తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అమరావతి రైతులు రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతి కొనసాగాలి అనే నినాదంతో నిరసన చేపట్టబోతున్నారన్నారు. ఇప్పటికే రెండు వేల మంది రైతులు ఢిల్లీకి బయలుదేరారన్నారు. తాను కూడా ఢిల్లీ వెళుతున్నానని తెలిపారు. ప్రజలు కూడా అమరావతి కోసం సంఘీభావం తెలపాలని. ఢిల్లీకి రాలేని వారు ఎక్కడికక్కడే తమ నిరసనను తెలియజేయాలని రామ్ విజ్ఞప్తి చేశారు. వాస్తవానికి ప్రజలు ఎవరూ మూడు రాజధానులను కోరుకోవడం లేదని ప్రస్తావించారు. తను ప్రజా చైతన్య యాత్ర పేరిట శ్రీకాకుళం, పలాస, టెక్కలి, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాల్లో ప్రజలతో కలిసినప్పుడు అమరావతికే మొగ్గు చూపారన్నారు.



LISTEN

కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలంలో తాడికొండ గ్రామంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా టీడీపీ కురుపాం నియోజకవర్గ ఇన్చార్జ్ తోయక జగదీశ్వరి హాజరయ్యారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసిపి ప్రభుత్వం ఏర్పడిన మూడున్నరేళ్ల నుంచి అన్ని వర్గాల కుటుంబాల్లో సంతోషం కరవైంది. ఏ ఇంటిలోనూ పండుగ వాతావరణమే లేదు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపితేనే సుఖం.
- నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు



## సంక్షిప్తం

ఆవేదన

### వైసిపి పాలనలో పడకేసిన అభివృద్ధి

వైసీపీ పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు పడకేశాయని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముల్లిశెట్టి నాగేశ్వర రావు ఆరోపించారు. కుక్కునూరు మండల కేంద్రంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని రైస్ మిల్ (కొత్త) కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పోతేనే ప్రజలు సంతోషంగా ఉంటారు. ఈ పాలకుల వలన రాష్ట్రానికి, మనకు దరిద్రం దాపురించిందని అన్నారు.

నిర్వేదం

### ఆదుకోవాల్సిన ప్రభుత్వమే రైతును దోచుకుంటుంది

ఆదుకోవాల్సిన ప్రభుత్వమే రైతుల్ని దోచుకు తింటుందని టీడీపీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ విమర్శించారు. ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పోలవరం మండలంలో పట్టిసీమ ఎత్తిపోతల పథకం సమీపంలో ధాన్యం ఆరబెడుతున్న రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఆయన మాట్లాడుతూ దళారి వ్యవస్థను రూపుమాపి రైతులను ఆదుకుంటామని వారిని దోచుకుంటుందన్నారు.

మోసం

### కార్పొరేషన్ల పేరుతో బీసీలను మోసగించింది

బీసీలకు సంక్రాంతి పేరిట 56 బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన జగన్ సర్కార్ రాజకీయ నిరుద్యోగులకు పదవులు ఇచ్చిందే తప్ప బిసి కులాలను వంచించిందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముద్దరబోయిన వెంక టేశ్వరరావు అన్నారు. ముసు నూరు మండలం లోపూడిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 56 కార్పొరేషన్ల పేరిట బిసిలను మోసం చేసిందన్నారు.

# ఆకాశాన్నంటిన నిత్యావసరాల ధరలు: యనమల కృష్ణుడు

-దుర్మార్గ పాలన సాగిస్తున్న వైసిపి
-లోవకొత్తూరులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి

తుని మండలం, లోవకొత్తూరు గ్రామ శివారు సీతయ్యపేట,కొత్త వెలంపేట గ్రామంలో టిడిపి కమిటీ ఆధ్వర్యంలో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్య క్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజాభిప్రాయ పత్రాలపై టిడిపి ఇన్‌ఛార్జ్ యనమల కృష్ణుడు ప్రజా సమస్యలు నోట్ చేసుకున్నారు. అనంతరం సీతయ్యపేట, వెలంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొని మాట్లా డుతూ సామాన్యులపై భారాన్ని మోపుతూ వైసిపి ప్రభుత్వం దుర్మార్గ పాలన కొనసాగిస్తుంది. నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడికి అందుబాటు లేవన్నారు.



LISTEN

లోవకొత్తూరులో జరిగిన కార్యక్రమంలో సుర్ల లోవరాజు, మాజీ ప్రెసిడెంట్ తమరాన సత్యనారాయణ, తమరాన రామకృష్ణ, యాదాల లోవకృష్ణ, జక్కాన రామునాయుడు, టిడిపి గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబును సీఎం చేస్తేనే పోలవరం, అమరావతి రాజధాని

కాకినాడ రూరల్ మండలం పెనుమర్తి గ్రామంలో క్లస్టర్ కర్రి వెంకట్రాజు ఆధ్వర్యంలో వైసిపి అసమర్థ పాలనపై ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో అభిప్రాయ సేకరణ చేశారు. కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. సుమారు 150 కుటుంబాలను కలుసుకుని వారి నుంచి వైసీపీ ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడిని సీఎం చేయాలని, అప్పుడే పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు.

ఆవేదన

### ప్రభుత్వమే పెద్ద దళారి: రైతులు

ధాన్యం కొనుగోలులో దళారుల వ్యవస్థను రూపుమాపడానికే నూతన విధానం తీసుకొచ్చినట్లు చెబుతున్న వైసిపి ప్రభుత్వమే పెద్ద దళారీ అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం లాభం లేకుండా ఎటువంటి పని చేయదని రైతులు సూటిగా విమర్శిస్తున్నారు.

ప్రజల మనిషి

### సంక్షేమ పథకాలకు తిలోదకాలు: ఎమ్మెల్యే వేగుళ్ళ

వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు కరెంట్ బిల్‌తో లింక్ పెట్టి పలుపథకాలు సామాన్య ప్రజానికానికి దక్కకుండా అన్యాయం చేస్తుందని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ పేర్కొన్నారు. "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా శనివారం కేశవరం గ్రామంలో ఇంటిటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వనికి గొప్పలు చెప్పుకోవడం తప్ప సంక్షేమ పథకాల అమలులో విఫలం చెందిందని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు.




LISTEN

మాజీ ఎమ్మెల్యే బిబి శివ రామరాజు జన్మదిన వేడుకల్లో ఆయనకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

భవిష్యత్తు తరాలు బాగుపడాలన్నా, రాష్ట్రం అభివృద్ధి దశలో ముందుకు సాగాలన్నా ఒక్క చంద్రబాబుతోనే సాధ్యం. వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి ఆయనను గెలిపించాలి.

– బొండా ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే



# చలో మాచర్లపై పోలీసుల దౌర్జన్యం: కోడెల శివరాంకు గాయాలు, అరెస్టు

అరాచకం

ప్రశాంతంగా ఉన్న మాచర్లలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ గూండాలు చేసిన అరాచకాన్ని నిరసిస్తూ 'చలో మాచర్ల' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన టీడీపీ నేత డాక్టర్ కోడెల శివరాంకు పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. అక్రమంగా అరెస్టు చేసి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తిప్పారు. తమ నాయకుడు తప్పేం చేశాడని, వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు పోలీసు జీపులకు అడ్డుపడ్డారు. చివరకు చేసేదేమీ లేక శివరాంను నరసరావుపేట పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలపై పోలీసుల జులుంను శివరాం అడ్డుకోబోయారు. ఈ సమయంలో పోలీసులకు, శివరాంకు జరిగిన పెనుగులాటలో ఆయన కుడిచేయికి గాయమైంది. కార్యకర్తలు ఆగ్రహంతో ఊగిపోగా శివరాంను నరసరావుపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కోడెల శివరాం మాట్లాడుతూ నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎంతవరకైనా వెళ్తానన్నారు. తనపై ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, అధిగమించి ప్రజాక్షేత్రంలోకి వెళ్లి నిలబడతానని, వైసీపీ అరాచకాన్ని ఎదిరిస్తానన్నారు.

ఆగ్రహం

## కోడెల శివరాంకు పరామర్శ

కోడెలను టీడీపీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు తదితర నేతలు ఫోన్ ద్వారా పరామర్శించారు. ఆయన అరెస్టును ఖండిస్తూ సత్తెనపల్లి, నరసరావుపేట నాయకులు నరసరావుపేట పీఎస్‌కు భారీగా చేరుకున్నారు.

సంక్షిప్తం

ఆగ్రహం

## మాచర్ల ఘటనలో వైసిపికి పోలీసుల సహకారం

మాచర్ల ఘటనలో వైసిపి మూకలకు పోలీసులు సహకరించారని, ముందే టీడీపీ నేతల ఇళ్లను పరిశీలించి ఆయుధాలేమీ లేవని వైసిపి నేతలకు చెప్పారని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చిరుమామిళ్ల మధు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దాడిపై పోలీసులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని, దాడులకు ఉసిగొల్పారని. ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించాలని కోరారు.

ఆవేదన

## టీడీపీ ఎదుగుదల చూడలేకే మాచర్లలో దాడులు

మాచర్లలో వైసిపి దమనకాండను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము ఖండించారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పల్నాడు పోలీసులు వైసిపి నేతలతో కలిసి పనిచేస్తున్నారని మండిపడ్డారు. మాచర్లలో టీడీపీ ఎదుగుదలని చూసి ఓర్వలేకే ఈ దాడులు చేస్తున్నారని, అధికారంలోకి వచ్చాక అవినీతి పోలీసులపై చర్యలు తీసుకుంటామన్నారు. మాచర్లలో టీడీపీదే విజయమని పేర్కొన్నారు.

అప్రజాస్వామికం

## టీడీపీ నాయకుల అరెస్ట్ అన్యాయం: గన్ని కృష్ణ

మాచర్లలో టీడీపీ నాయకులు, కార్యకర్తల మీద వైసీపీ పార్టీ గూండాలు దాడి చేయడం ఆరచక పాలనకు నిదర్శనమని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ పేర్కొన్నారు. సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. ప్రభుత్వంపై అసమ్మతి పెరుగుతుండటంతో, నిరాశతో ఈ విధమైన దుర్మార్గాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు.




LISTEN

రాష్ట్రంలో మత్తు పదార్థాల వినియోగాన్ని నిరసిస్తూ 'సే నో టూ డ్రగ్స్' పేరుతో తాడేపల్లిలోని ఆర్‌సీఎం చర్చి వద్ద, అంబేడ్కర్ విగ్రహం వరకు శుక్రవారం ర్యాలీగా వెళ్తున్న తెలుగు యువత నాయకులు



LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలోని 8వ వార్డులో స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు, ఇతర నాయకులు

విమర్శ

## ఓర్వలేకనే టీడీపీ శ్రేణులపై వైసీపీ దాడులు

తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న స్పందన చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే వెంకట నారాయణ ప్రసాద్ (అన్న) విమర్శించారు. విజయవాడలో శనివారం గన్నే విలేకర్లతో మాట్లడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమై రావణ కాష్టంగా మారిందన్నారు. వైసీపీ గుండాలు పథకం ప్రకారం టీడీపీ శ్రేణులపై దాడులు చేస్తున్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపించారు. మాచర్లలో పెద్ద ఎత్తున విధ్వంస జరిగినప్పటికి పోలీసులు ఫ్యాక్షన్ కారణమని చెప్పటం సిగ్గుచేటన్నారు. మాచర్ల ఘటనపై రాష్ట్ర డిజిపి తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టబద్ధమైన పోలీస్ వ్యవస్థ ఒక ఆర్థిక నేరస్థుని కనుసన్నలలో నడిస్తే ఏ విధంగా ఉంటుందనటానికి మాచర్ల సంఘటనే నిదర్శమన్నారు. ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నించకుడదు అన్నట్టుగా ప్రస్తుత పరిస్థితి ఉందని ఆయన చెప్పారు. ప్రభుత్వాని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, అరెస్టులు చేయటం దేనికి నిదర్శనమని ఆయన ప్రశ్నించారు. మాచర్లలో టీడీపీ కార్యాలయం, పార్టీ నాయకుల వాహనాలు ధ్వంసం చేస్తుంటే పోలీసులు చోద్యం చూశారన్నారు. అందుకు కారకులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

మాచర్లలో జరిగిన ఘటన ముమ్మాటికే ప్రభుత్వ ప్రోత్సాహంతోనే జరిగింది. టిడిపి నాయకత్వం బలంగా ఉండటాన్ని జీర్ణించుకోలేక వైసిపి ఈరకంగా ప్రవర్తిస్తోంది.

- ఏలూరి సాంబశివరావు, ఎమ్మెల్యే, పర్చూరు



స్పందించండి

డిమాండ్

## ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం ఇవ్వాలి

కొరిశపాడు మండలంలోని బొల్లవరప్పాడు దేవాలయం రావినూతలల్లో మాండస్ తుపాను ప్రభావంతో అపారమైన నష్టం జరిగిందని, తక్షణమే ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించాలని అధికారులను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కోరారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న కష్టాన్ని ముఖ్యమంత్రి గుర్తించకపోవడం, రాయితీపై ఎలాంటి పనిముట్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు.

మారండి

## వైసిపి పాలనలో యువత జీవితాలు వీధిపాలు

బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని, పల్లాపల్లిలో శుక్రవారం సాయంత్రం టిడిపి నేతలు ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోవూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రం అప్పులపాలై అభివృద్ధి ఆగిపోతే ఉపాధి అవకాశాలు లేక యువత జీవితాలు వీధిన పడ్డాయన్నారు.

సూచన

## వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి

ప్రజల ఇబ్బందులు తొలగాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. తర్లుపాడు మండలం, బుడ్డపల్లిలో ఇంటి ఇంటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని, అభిప్రాయ సేకరణ పత్రంలో వివరములు నమోదు చేశారు.



ప్రకాశం జిల్లా గిద్దలూరు నగర పంచాయతీలోని 9వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో రచ్చబండ నిర్వహించిన ముత్తముల

# గిద్దలూరు అభివృద్ధి చెందింది తెలుగుదేశం హయాంలోనే: ముత్తముల

తెలుసుకోండి

గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని 9వ, వార్డులో గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ముత్తుములకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఆయన ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రజలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే గిద్దలూరు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, పట్టణంలో ఎన్టీఆర్ పక్క గృహాలు, టిడ్కో 1408 గృహాలు తెలుగుదేశం పార్టీ హయాంలో 70 శాతం పనులు పూర్తి చేయగా ప్రస్తుత ప్రభుత్వం మూడున్నర సంవత్సరాలు అవుతున్న పనులు పూర్తి చేసి ప్రజలకు ఇవ్వడంలో విఫలమైందన్నారు. షాది ఖానా కోసం తన హయాంలో రూ.50 లక్షల కేటాయించామని, కానీ ప్రస్తుత పాలకులు అభివృద్ధి మరిచారన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలను రూ.10 కోట్లతో 100 పడకలుగా చేసేందుకు నిర్మాణ పనులు చేపట్టామని, నేటికీ ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆయన ఎద్దేవ చేశారు. గిద్దలూరు పట్టణానికి తాగునీరు అందించాలని గుండ్లమూటు నుంచి రూ. 6 కోట్ల ఖర్చుతో పైపులైన్ నిర్మించి ప్రజల దాహార్తి తీర్చానన్నారు. నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే మళ్లీ తనకు అవకాశం ఇవ్వాలన్నారు.

పిలుపు

## చంద్రబాబును మళ్లీ గెలిపించాలి

రాష్ట్రం అభివృద్ధి బాటలో ప్రయాణించాలంటే మళ్లీ రాష్ట్రానికి మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ముత్తముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు.



యర్రగొండపాలెం పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్ వద్ద టిడిపి ప్రధాన కార్యాలయానికి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు భూమి పూజ చేశారు.

## త్వరితగతిన ఓటరు వెరిఫికేషన్ పూర్తి చేయాలి

నెల్లూరు రూరల్ నియోజకవర్గం, క్లస్టర్ 7 (26, 30 డివిజన్‌లు) ఇన్‌ఛార్జి, ముఖ్య నేతలు, బూత్ కన్వీనర్‌లతో, నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ సమావేశం నిర్వహించారు. త్వరితగతిన ఫేస్-2 ఓటరు వెరిఫికేషన్ పూర్తి చేయాలని, బూత్ లెవెల్ ఏజెంట్‌లను నియమించుకోవాలని, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని తు.చ. తప్పకుండా చేయాలని సూచించారు. కొత్తగా తయారు చేసిన గూగుల్ ఫార్మ్‌ను ఎల్ఈడీ స్క్రీన్ పై వేసి చూపించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రం రావణకాష్టంగా మారింది. మాచర్లలో వైసిపి మూకలు టీడిపి శ్రేణులపై దాడులకు పాల్పడటం దారుణం. పోలీసులు స్పందించి వైసిపి గూండాలను వెంటనే అరెస్టు చేయాలి.
- నరసింహయాదవ్, టీడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు



## సంక్షిప్తంగా..

ఖండన

### మాచర్లలో టిడిపి శ్రేణులపై దాడులు దారుణం

వైసిపి రౌడీమూకలు పోలీసుల సహకారంతో మాచర్ల నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులపై దాడికి పాల్పడటం దారుణమని టిడిపి డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. డోన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనకి ఈ ఘటన నిదర్శనమని, వైసిపి గూండాలను వదిలేసిన పోలీసులు టీడీపీ కార్యకర్తలపై లాఠీచార్జి చేయడం సిగ్గుచేటన్నారు.

నిరసన

### టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి నేడు ఏదీ?

పెనుకొండ నియోజకవర్గంలోని పరిగి మండలం సీగిపల్లి గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. టిడిపి శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు బికే పార్థసారథి ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని, అప్పటి నిత్యావసర వస్తువుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు ఇప్పుడున్న ధరల తేడాను ప్రజలకు వివరించారు.

ఆందోళన

### తిరుపతి సిటీలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నూరు సుగుణమ్మ తిరుపతిలోని 41వ డివిజన్‌లో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అసమర్థ పాలన గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల్లో టిడిపిని గెలిపించి అభివృద్ధికి స్వాగతం పలకాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' లో భాగంగా శుక్రవారం ధర్మవరం రూరల్ మండలంలోని ఓబుకనాయునిపల్లిలో పర్యటిస్తున్న టిడిపి ధర్మవరం ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్

ఘనంగా..

### పరిటాల సునీత పాదయాత్రకు విశేష స్పందన

రైతుల కష్టాలను తెలుసుకునేందుకు మాజీమంత్రి పరిటాల సునీత చేపట్టిన పాదయాత్ర శుక్రవారం చెన్నే కొత్తపల్లి మండలం ముష్టికోవెలలో జరిగింది. తొలుత వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసిన ఆమె అనంతరం పాదయాత్రను ప్రారంభించారు. ఇప్పటికే ఆమె మూడు మండలాల్లో పాదయాత్ర పూర్తి చేసుకున్నారు. కాగా, ఈ పాదయాత్రకు అనుమతి విషయంలో గతంలో పోలీసులు అడ్డంకులు సృష్టించిన సంగతి తెలిసిందే. చివరికి పాదయాత్రకు అనుమతి ఇవ్వడంతో టిడిపి శ్రేణులు భారీగా తరలివచ్చారు.

# అరాచకాలు, దౌర్జన్యాలు, దాడులతో మూడున్నరేళ్ల వైసిపి పాలన

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' లో టిడిపి రైల్వేకోడూరు ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు

మూడున్నర సంవత్సరాల్లో వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో అరాచకాలు, దౌర్జన్యాలు సృష్టించిందని, దళితులు, బీసీలపై దాడులు, నిరుద్యోగ సమస్యలు ఎక్కువయ్యా యని, ఆడవారికి భద్రత లేకుండా పోయిందని టిడిపి రైల్వేకోడూరు ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలంలోని నేతివారిపల్లి పంచాయతీ, నగిరిపాడు పంచాయతీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కస్తూరి విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలపై బాదుడు, అభివృద్ధిలేని రాష్ట్రం, రాజధానిలేని రాష్ట్రం, ఆఖరుకు గిట్టుబాటు ధరలు కూడా లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చారన్నారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రిగా మన ముందుకు రావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టిడిపికి ఓటు వేసి చంద్రబాబు నాయకత్వాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ..

### ఇంటింటా ప్రజా సమస్యలే..

నేతివారిపల్లి, నగిరిపాడులో ఇంటింటికీ తిరిగిన టిడిపి నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ అసమర్థ విధానాలను వివరించారు. ప్రతి ఇంట్లో సమస్యలను టిడిపి నేతలకు వివరించారు.



LISTEN

'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..'లో భాగంగా నంద్యాల నియోజకవర్గంలోని యాగంటిపల్లిలో ర్యాలీగా వెళ్తున్న టిడిపి నేత బీసీ జనార్ధన్ రెడ్డి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ రౌడీ మూకలు, పోలీసుల సహకారంతో టీడీపీ శ్రేణులపై దాడికి పాల్పడటం దారుణం. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్న వారిపై దాడులకు పాల్పడటం అరాచక పాలనకి నిదర్శనం. - నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



LISTEN

ఏపీకి అమరావతి ఒక్కటే రాజధానిగా ఉండాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శనివారం అమరావతి రైతులు నిరసన నిర్వహించారు.

ధ్వజం

## కార్పొరేషన్ల వల్ల ఒరిగిందేమిటి?

పదవి తీసుకున్నాక ప్రమాణస్వీకారం ఇప్పుడు పదవీ విరమణ చేయటం తప్ప బీసీ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్‌ల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శనివారం పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని విమర్శించారు. బీసీ కార్పొరేషన్ చైర్మన్‌లను ఈ రెండేళ్లలో సీఎం జగన్ ఏం పని చేయనివ్వలేదని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. కార్పొరేషన్‌లకు రూపాయి బడ్జెట్ కేటాయించకుండా నాశనం చేశారని మండిపడ్డారు.



సంఘీభావం

## పరిటాల సునీత పాదయాత్రకు విశేష స్పందన

సి.కొత్తపల్లి మండలం ముష్టి కోవెలలో మాజీమంత్రి పరిటాల సునీత పాదయాత్ర శనివారం ప్రారంభమైంది. పాదయాత్ర సంఘీభావంగా భారీగా కార్యకర్తలు, టీడీపీ శ్రేణులు తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రను ప్రారంభించారు. రైతుల కష్టాలను తెలుసుకునేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా పాద యాత్ర చేపట్టిన పరిటాల సునీత ఇప్పటికే మూడు మండలాల్లో పాదయాత్ర పూర్తి చేసుకున్నారు. పరిటాల సునీత పాదయాత్రకు అనుమతి విషయంలో గతంలో పోలీసులు అడ్డంకులు సృష్టించిన నేడు పాదయాత్రకు అనుమతిని ఇచ్చారు. పాదయాత్ర నేపథ్యంలో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 15 కిలోమీటర్ల మేర ఈ పాదయాత్ర సాగనుంది.

రాజ్యాంగానికి తూట్లు

# ప్రభుత్వ ప్రోత్సాహంతోనే మాచర్ల ఘటన

ఫ్యాక్షన్ రాజకీయాలకు కేరాఫ్ వైసిపి ప్రభుత్వం
టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రభుత్వ ప్రోత్సాహంతోనే మాచర్ల ఘటన జరిగిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. ఈ అంశంపై స్పందించిన ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ఇంత జరుగుతున్నా.. కేంద్రం ప్రేక్షకపాత్ర పోషించడం సరికాదన్నారు. మాచర్ల ఘటన చూసిన తర్వాత అసలు ఏపీలో ప్రజాస్వామ్యం బ్రతికుందా అనే అనుమానం కలుగుతోందన్నారు. జూలకంటి బ్రహ్మానందరెడ్డి బలమైన నాయకత్వాన్ని వైసీపీ జీర్ణించుకోలేక ఇలాంటి ఘటనలకు పాల్పడుతోందని విమర్శించారు. ముమ్మాటికే ఇది ప్రభుత్వ ప్రోత్సాహంతో జరిగిన అరాచక ఘటనేనని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసీపీ గూండాలు జీపులెక్కి విధ్వంసం చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని సోమిరెడ్డి ప్రశ్నించారు. అరాచక శక్తుల ఆగడాలతో మహిళలు, తల్లీబిడ్డలు వంటిళ్లలో దాక్కుని ఏడుస్తున్నా ఊరుకోకుండా విధ్వంసం కొనసాగించారన్నారు. తెలుగుదేశం పార్టీని అణిచివేయడంతో పాటు వేలాది మంది కార్యకర్తలపై కేసులు బనాయించి వచ్చే ఎన్నికలకు వారిని దూరం చేసే కుట్రలో భాగమే ఈ అరాచక పర్వమన్నారు. శాంతి భద్రతలతో పాటు అనేక అంశాల్లో వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను మూటగట్టుకుందని సోమిరెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. పోలీసులు కూడా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా ఉండాలన్నారు. అధికార పార్టీ నాయకులే ప్రజలు కాదని, రాష్ట్రంలో ఉండే ప్రతీ పౌరుడి రక్షణ మీ బాధ్యతే అని గుర్తు చేశారు.

ఆగ్రహం

## పోర్టు భూములు తాకట్టు: కొండబాబు

కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మున్సిపాలిటీ నిధులను దోచుకోవడం తోపాటు పోర్టుకు సంబంధించిన భూములు కూడా దోచుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాడని మాజీ ఎమ్మెల్యే వనమడు కొండబాబు పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో మున్సిపాలిటీ నిధులను స్వాహా చేస్తున్న ఎమ్మెల్యే కొత్త కుంభకోణానికి తెర దింపారన్నారు. కాకినాడ పోర్ట్ చంద్ర 337 ఎకరాలను తాకట్టు పెట్టి 1500 కోట్ల రుణాన్ని పొందడం జరుగుతుందన్నారు.

# చంద్రబాబు పర్యటన సక్సెస్ చేయాలి: అశోక్ గజపతి

టీడీపీ అధినేత చంద్రబాబు ఈ నెల 22, 23, 24 తేదీల్లో నిర్వహించనున్న పర్యటనను విజయవంతం చేయాలని అశోక్ గజపతి రాజు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఎస్‌కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కూడా పాల్గొన్న ఈ కార్యక్రమంలో చంద్రబాబు పర్యటన సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు, రూట్ మ్యాప్ తదితర అంశాలపై చర్చించారు. అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లాలోని పార్టీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, నాయకులు పాల్గొన్నారు.



LISTEN

చంద్రబాబు విజయనగరం జిల్లా పర్యటన సందర్భముగా తీసుకోవాల్సిన చర్యలు, రూట్‌మ్యాప్‌పై చర్చించారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1987



శ్రీకాకుళం ఎంపి కింజరపు రామ్మోహన్ నాయుడు జన్మదినం. దేశ రాజకీయ యవనికపై యువనాయకునిగా తళుకులీనుతున్నారు.





చైతన్యరథం

ఆదివారం, 18 డిసెంబర్ 2022

1923 100 2023

షష్ఠిపూర్తిరోజు

ఎన్ టి రామారావు



1986లో హిందూ వారసత్వ చట్టంలో మార్పులు తేవడం ద్వారా తనను 'అన్నా' అని పిలిచి ఆదరించిన ఆడపడుచులకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఎన్టిఆర్

## కోర్టులంటే ఎంతటి చులకన భావం?

దౌర్జన్యకాండ, అరాచకాలు, రైతు ఆత్మహత్యలు, ఆర్థిక అస్థిరతలో నంబర్ వన్‌గా నిలిచిన జగన్ మొండి సర్కార్ ప్రజాస్వామ్య పరిరక్షణ పాలనలో లోపాలను సరిదిద్దేందుకు న్యాయ స్థానాలు ఇచ్చే తీర్పులను ధిక్కరించడంలో కూడా దేశంలోనూ ప్రథమ స్థానం దక్కించుకుంది. ఇవి ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అనుకుంటే పొరపాటే. పార్లమెంట్ సాక్షిగా అశోక్ కుమార్ రావత్ అనే ఎంపీ అడిగినా ప్రశ్నకు కేంద్ర మంత్రి రిజిజు స్వయంగా బహిర్గతం చేసిన నిజాలు ఇవి. కోర్టు ధిక్కరణలోనూ ప్రథమ స్థానం దక్కిందన్న గణాంకాలు చూసి వైసిపి సర్కార్ ముచ్చట పడవచ్చు గాని రాష్ట్ర ప్రజలంతా సిగ్గుతో తలదించుకుంటున్నారు. దేశం మొత్తం మీద 28,469 కోర్టు ధిక్కరణ కేసులుంటే అందులో ఒక ఏపీలోనే 11,343 ఉన్నాయన్న విషయం గమనిస్తే కోర్టు తీర్పుల పట్ల జగన్ సర్కార్ కు ఎంతటి చులకన, అమర్యాదకర భావన ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏం చేసినా చెల్లుబాటు అవుతుందన్న నిర్లక్ష్యం సర్కారు వైఖరిలో స్పష్టంగా కనిపిస్తోంది. జగన్ సర్కార్ అవలంబిస్తున్న ధోరణి చూస్తుంటే రాజ్యాంగం పట్ల వైసిపికి ఎంతటి గౌరవం ఉందో అవగతమవుతోంది. పార్లమెంట్‌లో దీనిపై చర్చ జరిగిందంటే దేశమంతటా రాష్ట్రం పరువు దిగజారినట్టే. ఏ విషయంలోనైనా కోర్టుల ఆదేశాలు ఇస్తే ప్రభుత్వం వాటిని అమలు చేయాలి. లేదా భిన్న అభిప్రాయం ఉంటే హైకోర్టు లేదా డివిజన్ బెంచ్, సుప్రీం కోర్టుకు వెళ్లి వాదనలు వినిపించుకోవాలి. అప్పటివరకు దిగువ కోర్టులు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలి. అలా కాకుండా దిగువ కోర్టుల తీర్పుపై హైకోర్టు లేదా సుప్రీంకోర్టు స్టే ఇస్తే పర్వాలేదు. ఇంతటి వింత ధోరణికి కారణం చర్చించవలసిన పనిలేదు. శాసనసభలో 151 మంది బలం వుందన్న అహం కనిపిస్తోంది.

## గిరిజనుల గుండెలపై ఎప్పుడూ కుంపట్లేనా?

మొన్న బాక్సైట్, నిన్న లేటరైట్, నేడు హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్. ఇలా అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనులను ఎప్పుడు ఏదో ఒక ఆందోళన వెంటాడుతూనే ఉంటుంది. ప్రస్తుతం చింతపల్లి మండలంలోని ఎర్రవరం సమీపంలో వైసిపి ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన హైడ్రోపవర్ ప్రాజెక్టు ఆదివాసుల గుండెలపై కుంపటిగా మారనున్నది. ఈ ప్రాజెక్టు కోసం 32 గిరిజన గ్రామాలను ఖాళీ చేయించడానికి జరుగుతున్న ప్రయత్నాలు విచారకరం ప్రాజెక్టు వల్ల వ్యవసాయ భూములు, ఉద్యాన పంటల తోటలు, గృహాలు కోల్పోవాల్సి వస్తుందన్న గిరిజనుల ఆవేదనను అర్థం చేసుకునే వారే కరువయ్యారు కర్కశ స్వభావంలో తనకు మించిన వారు లేరని నిరూపిస్తున్న వైసీపీ సర్కార్‌కి ఈ బీద జనం గుండె చప్పుడు ఎలా వినిపిస్తోంది?


## చంద్రబాబు నాటిన మొక్కలు: విశ్వమంతా వెలుగులు





శ్రీనివాస ప్రసాద్

ఉన్నతమైన ఆశయం, దృఢ సంకల్పంతో ఆలోచన చేస్తే అది ఎంతో ఫలవంతం అవుతుంది. నాటేది విత్తనమే అయినా అందుకు ఆలోచనే ఆలంబన. ప్రపంచంలోనే అగ్రశ్రేణి సంస్థల్లో ఒకటిగా ఉన్న ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రాంగణంలో 11 సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాటిన మొక్క నేడు వటవృక్షమై ఎంతో మందికి నీడనిచ్చింది. ఆ మొక్కలానే ఆ సంస్థ ఎదిగి ప్రపంచానికి వెలుగునిచ్చింది. ఆ సంస్థలో విద్యాభ్యాసం పూర్తిచేసుకున్న విద్యార్థులే నేడు పారిశ్రామికవేత్తలుగా రూపుదిద్దుకొని వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థలలో కీలకంగా వుంది. అమెరికా వంటి దేశాలలో అయితే అక్కడి వారితో పోల్చుకుంటే ప్రవాస భారతీయుల తలసరి ఆదాయం రెట్టింపు కంటే అధికంగా వుండటం అద్భుతం. అందులో ఐఎస్‌బి నుంచి వచ్చిన వారి పాత్ర ఎంతో వుంది. ఇదంతా చంద్రబాబు మదిలో మెదలిన ఆలోచనా బీజానికి ఫలితం. అధికారంలో లేకపోయినప్పటికి తమకు పురుడుపోసిన ఆయనను ఆ సంస్థ మరువలేదు. ద్విదశాబ్ది ముగింపు వేడుకలకు చంద్రబాబును ముఖ్య అతిథిగా ఆహ్వానించి గౌరవాన్ని చాటుకుంది. ఆ ఉత్సవాలకు హాజరైన వారిలో ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలలో నిష్ణాతులు, భవిష్యత్ విజేతలుగా ప్రపంచం ముందు నిలిచేందుకు సిద్ధంగా వున్న విద్యార్థులున్నారు. చంద్రబాబు మాటలు వినేందుకు వారంతా ఎంతో ఉత్సాహం కనబర్చారు. నేలపై కూర్చొని మరీ ఆయన ప్రసంగాన్ని ఆలకించారు. మంచి మనసుతో రాజకీయాలలోకి వచ్చి చంద్రబాబు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నవారు ఇప్పటికీ రాజకీయాలలో హుందాతనానికి ప్రతీకగా నిలిచారు. రాజకీయంగా ఏ పార్టీలో వున్నప్పటికి అదేవిధమైన భావజాలంతో ప్రజా జీవితంలో రాణిస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో చంద్రబాబు ఆలోచనల మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా వుంది.





WATCH

LISTEN

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



యువతకు ఉపాధి కల్పనలో సర్కార్ విఫలం. ఐటీ ఎగుమతుల్లో అట్టడుగున ఏపీ. కేంద్ర గణాంకాలతో తేటతెల్లం. నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే మీ లక్ష్యమా జగన్?.

– దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే

## ఏమన్నారంటే



### మాచర్ల అవినీతికి అడ్డాగా మారింది: పయ్యావుల

పౌరుషాల పురిటిగడ్డ మాచర్ల అవినీతికి అడ్డాగా మారిందని పయ్యావుల కేశవ్ అన్నారు. పల్నాడు ప్రజలను భయకంపితులను చేస్తూ, అధికార మదంతో సాగిస్తున్న మారణ హోమానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని వారి ఆస్తులు ధ్వంసం చేయడం మగతనంకాదు దమ్ముంటే, బహిరంగంగా రా... తేల్చుకుందామన్నారు. బ్రహ్మారెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే, పిన్నెల్లిపై కాంక్షించి ఉమ్మేస్తున్నారన్నారు. ప్రజల ఛీత్కారాలు, శాపనార్థాలు జీర్ణించుకోలేక పిన్నెల్లి, వైసిపి మూకల్ని రెచ్చగొట్టి మాచర్లను మంటల్లోకి నెట్టారని మండిపడ్డారు.



### రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది: శ్రీనివాసరెడ్డి

టీడీపీ నాయకులపై వైసిపి రౌడీలు దాడులకు పాల్పడటం రాష్ట్రంలో అరాచక పాలనకు నిదర్శనమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అన్నారు. దాడి చేసిన వైసిపి గూండాలను వదిలేసిన పోలీసులు టీడీపీ కార్యకర్తల పై లాఠీ ఛార్జ్ చెయ్యడం దారుణమన్నారు. మాచర్లలో టిడిపి నేతలపై, టీడీపీ కార్యాలయంపై వైసిపి గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బ్రహ్మారెడ్డిని అదుపులోకి తీసుకోవడం పోలీసులు వైసిపి కొమ్ముకాయడమే అన్నారు. వైసిపి అరాచకపాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు. దాడులకు పాల్పడిన వైసిపి గుండాలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.



### ప్రభుత్వ ప్రణాళికతోనే మాచర్లలో దాడులు: వర్ల రామయ్య

ప్రభుత్వం పక్కా ప్రణాళికతోనే పల్నాడు జిల్లా మాచర్లలో దమనకాండ సృష్టించారని టిడిపి నేత వర్ల రామయ్య ఆరోపించారు. ప్రభుత్వంలో ఉన్న అధికారులు, అడిషనల్ డీజీ ఇంటెలిజెన్స్ సీతారామాంజనేయులు, జిల్లా ఎస్పీ రవిశంకర్ పర్యవేక్షణలోనే ఈ దాడి జరిగిందన్నారు. వైసిపి గుండాలకు పెట్రో సిసాలు, ఐరన్ రాడ్‌లు ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాలని ఎస్పీని డిమాండ్ చేశారు. మీరు చేసిన సెర్చ్ కేవలం టిడిపి వాళ్ల మీదే చేశారని ధ్వజమెత్తారు. ఈ దాడి కేవలం పోలీసు వైఫల్యం, అధికార పార్టీకి కొమ్ముకాయడం వల్లనే జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.



### ఎన్నికలు ఎప్పుడొచ్చినా పిన్నెల్లి కుటుంబాన్ని ఓడిస్తాం: యరపతినేని

ఎన్నికలు ఎప్పుడొచ్చినా పిన్నెలి కుటుంబాన్ని ఓడించి తరిమికొట్టేందుకు టిడిపి సిద్ధంగా ఉందని టీడీపీ సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పల్నాడు జిల్లా, మాచర్ల ఘటనను తెలుగుదేశం పార్టీ ఓ సవాలుగా తీసుకుంటోందన్నారు. "అధికారం ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారు. 1994 ఎన్నికల్లో పిన్నెలి కుటుంబానికి పట్టిన గతే పునరావృతం అవుతుంది. అధికారం శాశ్వతం కాదని హీన చరిత్ర ఉన్న మీరు గుర్తుపెట్టుకోవాలన్నారు. అధికారం మారిన రోజు మీ పోలీసులు మీరు ఉండరు గుర్తుపెట్టుకోండి.." అంటూ వైసీపీ నేతలు, పోలీసులను హెచ్చరించారు.

## ఇదేం ఖర్మ




LISTEN

మాచర్లలో జరిగిన దమనకాండకు నిజాలు బయటకు రాకుండా చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయకపోవడం విచారకరం




LISTEN

రాష్ట్రంలో సుమారు 35 మంది టిడిపి శ్రేణులు హత్యకు గురైతే, అందులో పల్నాడులోనే 16 మంది ఉన్నారు. హత్యకు గురైన వారిలో ఎక్కువ మంది బిసిలు, ఎస్సీలు, మైనార్టీలు ఉన్నారు.

# చెత్త బుట్టల్లేవ్, స్వచ్ఛత ఎలా?

## ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్న స్థానికులు

హెచ్చరిక

రాజమండ్రిలోని గోదావరి ఘాట్ల వద్ద అపరిశుభ్ర పరిస్థితులు నెలకొన్నాయి. కృష్ణచైతన్య ఘాట్ నుంచి కోటిలింగాల గట్టు వరకు గోదావరి తీరంలో ఉదయం, సాయంత్రం సమయాల్లో నడక, పరుగు, పలు వ్యాయామాలు చేసేవారితోపాటు ఆహ్లాదం కోసం నిత్యం వందల మంది వచ్చి సేదతీరుతుంటారు. సుమారు కిలోమీటరున్నర మేర ఉన్న ఈ ఘాట్ల వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెత్తబుట్టలు అధ్వానంగా మారాయి. కొన్నిచోట్ల తడి, పొడి చెత్త కోసం వేర్వేరుగా ఏర్పాటు చేసిన వాటిలో ఒక్కటే ఉంది. మరికొన్ని చోట్ల రెండు బుట్టలూ లేకుండా ఇనుప చువ్వలే దర్శనమిస్తున్నాయి. దీంతో ఘాట్లకు వచ్చిన వారు.. స్థానికులు చెత్తను అక్కడ మెట్లు, రోడ్లపై వేస్తున్నారు. కేంద్రం విడుదల చేసిన స్వచ్ఛ నగరాల జాబితాలో వచ్చే ఏడాదైనా మెరుగైన స్థితిలో నగరం నిలవాలంటే ఇప్పట్నుంచే స్వచ్ఛతకు సంబంధించి ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోటిలింగాల ఘాట్లు, చింతాలమ్మ ఘాట్లు, కనకదుర్గా ఘాట్ల వద్ద దాదాపు చాలాచోట్ల చెత్తబుట్టలు సరిగా లేవు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని అంతా కోరుతున్నారు.



## పర్యాటకం.. సంస్కృతి

చైతన్యరథం
https://www.telugudesam.org/

టూర్స్‌కి వెళ్లినప్పుడు మనకు తెలియకుండానే మనం అనుకున్న దానికన్నా ఎక్కువ ఖర్చు అవుతుంది. టూర్ ప్లాన్ చేసుకునేటప్పుడే బడ్జెట్ కూడా ప్లాన్ చేసుకుంటే టూర్‌ని ఎంజాయ్ చేయొచ్చు.



# మాడగడ మంచు కొండలు

# ఆంధ్రా ఊటీలో మరో అద్భుతం



ఆంధ్ర ఊటీ అరకులోయ అంటే ప్రకృతి అందాలకు నెలవు. శీతాకాలం వచ్చిందంటే చాలు. అందమైన ప్రకృతి సుందర దృశ్యాలు కనువిందు చేస్తుంటాయి. ప్రకృతి సోయగాలు మరింత పులకిస్తూ పర్యాటకలను ఆకర్శిస్తుంటాయి. అయితే అరకులోయలో మరో ప్రకృతి రమణీయ ప్రదేశం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. కొండల మధ్య పాలకడలిని తలపించేలా మాడగడలో ప్రకృతి సోయగం కనువిందు చేస్తోంది. భూతలస్వర్గాన్ని తలపించే మాడగడ ప్రకృతి సోయగం పర్యాటకులను ఆకట్టుకుంటోంది. కొండల మధ్య పాలసముద్రం మాదిరిగా కమ్మిన మంచుమేఘాలు కనువిందు చేస్తున్నాయి. సూర్యోదయాన్నే లేలేత కిరణాలు ఆ మంచు మేఘాలను తాగితే వెండి వర్ణంలో తలతలా మెరిసిపోతోంది ఆ ప్రాంతం. తాజాగా ఆంధ్రా ఊటీ అరకులోయ పరిసర ప్రాంతంలో బయటపడిన ఈ మాడగడ అద్భుత సుందర దృశ్యాలు పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి. అరకులోయకు సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉంది ఈ ప్రాంతం. ఈ వ్యూ పాయింట్‌కి చేరుకోవాలంటే అరకు నుంచి రోడ్డు మార్గంలో ప్రయాణించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు వంజంగి, లంబసింగి అందాలను చూసి పర్యాటకులు ఔరా అనేవారు. పాలకడలిలా ఉండే ఆ మంచుమేఘాల అందాలను చూసేందుకు క్యూ కట్టేవారు. అయితే తాజాగా వెలుగులోకి వచ్చిన మాడగడ ప్రాంతంలోని ఈ అద్భుత ప్రకృతి దృశ్యాలు వాటికి తలదన్నేలా ఆకర్శిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే వెలుగులోకి వచ్చిన ఈ ప్రాంతాన్ని పర్యాటకులు సందర్శిస్తున్నారు. కొండల మధ్య మంచు అందాలను కెమెరాల్లో బంధిస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

కళలు



## కథక్ కథ తెలుసుకుందాం

పూర్వకాలంలో కథకులు (కథను చెప్పే వాళ్ళు), పురాణాలు, ఇతిహాసాల నుంచి కథలను వల్లె వేయడం లేదా పాడటం చేసేవారు. దీనికి కొంచెం నృత్యం కూడా తోడయ్యేది. కథక్ ప్రారంభానికి ఇదే మొదలు. కథకులకు ఈ విద్య వారసత్వంగా సంక్రమిస్తుంది. క్రీ.పూ. 3, 4వ శతాబ్దానికి చెందిన సాహిత్యంలో కథకుల ప్రస్తావన ఉంది. భారతీయ శాస్త్రీయ నృత్యంలోని ఎనిమిది ప్రధాన రూపాల్లో కథక్ కూడా ఒకటి. కథక్‌కు మూలం 'కథకర్లు' లేదా 'కథకులు'గా పిలువబడిన పురాతన భారతదేశంలోని ఉత్తరప్రాంతంలో కథలు చెప్పినవారే. కథక్ అనే పదం వేద సంస్కృత పదం 'కథ' నుండి ఉద్భవించింది. దీని అర్థం 'కథ', మరియు కథకర్ అంటే 'ఒక కథ చెప్పేవాడు', లేదా 'కథలతో సంబంధం' అని అర్థం. రాధాకృష్ణుల కథలను నృత్యరీతులుగా ప్రదర్శించే ఈ నాట్యం కొంత శృంగారభావనలతో మిళితమై ఉంటుంది. దీన్ని లక్నో పాలకుడైన నవాబ్ వజీర్ ఆలీషా ఆదరించి, అభివృద్ధి చేసాడు. ఈ నాట్యాన్ని స్త్రీ, పురుషులు ప్రదర్శిస్తారు.

## కొండపల్లి బొమ్మను కాపాడండి

"మా తాతలకాలం నుంచి తరతరాలుగా బొమ్మలు తయారు చేయడం మాకు జీవనోపాధిగా మారింది. బ్రతుకుదెరువు కష్టంగా మారడంతో ఈ రంగం వైపుచూసే వాళ్ళులేరు. మా పిల్లలు కూడా ఈ రంగానికి దూరంగా వెళ్లిపోతున్నారు. రాబోయే రోజులు బొమ్మల తయారీ పరిశ్రమ కనుమరుగయ్యే ప్రమాదం లేకపోలేదు" బొమ్మలు తయారుచేసే కళాకారుల ఆవేదన ఇది. ప్రభుత్వాలు తమ కళను గుర్తించినా ఫలితం లేదని, కళాకారుల సంఖ్య క్రమేపీ తగ్గుతుందని, తమ తర్వాత ఈ కళను కాపాడాలని వేడుకుంటున్నారు. గిట్టుబాటు ధరలు లేకపోవడంతో కొంతమంది కళాకారులు వలస వెళ్ళిపోయి ఇతర పనులు చేసుకుంటున్నారు. ఏళ్ల తరబడి ఈవృత్తి చేసి, ఒక్కసారిగా ఇప్పుడు బయటికి వెళ్ళి వేరేపని చేయడం కష్ట తరమైపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళాకారుల కుటుంబాల్లోని యువతరం ఈ కళకు దూరంగానే ఉండాలని భావించి ఇతర వృత్తులకు ప్రాధాన్యమిస్తున్నారు. ముందుముందు ఈ కళ ప్రశ్నార్థకమేనని నేటితరం కళాకారులు వాపోతున్నారు.



ఉగ్రవాదానికి పాకిస్తాన్ కేంద్రమని అందరికీ తెలుసు. అయినా పాకిస్తాన్ మంత్రులు భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పాక్ మంచి పొరుగు దేశంగా ఉండాలి.
– జైశంకర్, విదేశాంగ మంత్రి






# నెహ్రూ పాలనతో పోల్చి చూసినా అంగుళం కూడా ఆక్రమించలేదు

చైనా నుంచి వచ్చే యుద్ధ ముప్పును భారత్ విస్మరిస్తోందంటూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ శనివారం తప్పుబట్టింది. బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా కూడా చైనాతో సరిహద్దు వివాదంలో కాంగ్రెస్ పాత్రను నిరూపించడానికి 1963 నాటి పార్లమెంటు డేటాను ఎత్తి చూపారు. సైన్యాన్ని నిరుత్సాహపరిచేలా ప్రకటనలు చేయడం రాహుల్ కొనసాగిసున్నారని, కానీ తాను 1963 నాటి సాక్ష్యాలను ప్రదర్శించాలనుకుంటున్నానని భాటియా అన్నారు. అప్పటి నుంచి జరిగిన పార్లమెంటు సమావేశాల ప్రకారం 38,0000 చదరపు కిలోమీటర్ల భూమిని చైనీయులు స్వాధీనం చేసుకున్నారని సూచిస్తు న్నాయి. కాంగ్రెస్ హయాంలో ఆ ఏడాది కూడా చైనాతో కాంగ్రెస్‌కు కొన్ని సంబంధాలున్నాయని భాటియా ఆరోపించారు. "చైనా చేసిన ఏ చర్యను ఖండించడానికి కాంగ్రెస్ ఎప్పుడూ బాధపడటం లేదు. ద్రోహులు ఎవరో తేలిపో యింది. తమ మధ్య జరిగిన కచ్చితమైన ఒప్పందం ఏమిటో కాంగ్రెస్ ఏ పబ్లిక్ డొమైన్‌లోనూ వెల్లడించలేదని కూడా ఈ సమయంలో గమనించాలి' అని భాటియా అన్నారు. 1963 డేటానుసరించి ప్రస్తుత పాలన అంశాన్ని ఆయన పోల్చారు. కాంగ్రెస్ పాలనతో బీజేపీని పోల్చలేమని తేల్చిచెప్పారు. గత ఎనిమిదేళ్లలో మన భూమిలో ఒక్క అంగుళం కూడా ఎవరూ స్వాధీనం చేసుకోలేదని హైలైట్ చేయడం ముఖ్యమని రాహుల్ గాంధీకి ఆయన సూచించారు.

మోసం

## చోక్సీపై మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) నుంచి వచ్చిన ఫిర్యాదు ఆధారంగా పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీపై సీబీఐ మూడు తాజా ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేసింది. దానితో పాటు కన్సార్టియం ఇతర బ్యాంకులు రూ. 6,746 కోట్ల అదనపు నష్టాన్ని వెలుగులోకి తెచ్చాయి. మరిన్ని అక్రమాలు వెలుగులోకి రానున్నాయి.



నిజం చెప్పాలి

## మోదిపై విమర్శలకు సూఫీ ఖండన

ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా పాకిస్థాన్ మంత్రి బిలావల్ భుట్టో చేసిన వ్యాఖ్యలను సూఫీ కౌన్సిల్ చైర్మన్, నసీరుద్దీన్ చిస్తీ ఖండించారు. ఇలా మోదీని విమర్శించడం ద్వారా తన స్థాయినే కాకుండా మొత్తం పాకిస్థాన్ ప్రతిష్టనే దిగజార్చారని విమర్శిం చారు. భారత్‌లో ముస్లింలే సురక్షితంగా ఉన్నారని అన్నారు.



శాంతికోసం

## ఉక్రెయిన్‌కు దౌత్య పరిష్కారం:మోది

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు మోదీ ఫోన్ చేసి ఉక్రెయిన్‌లో వివాదానికి చర్చలు, దౌత్యమే ఏకైక పరిష్కారమన్నారు. వారు పరస్పర పెట్టుబడి, ఇంధనం, వ్యవసాయం, రవాణ, లాజిస్టిక్స్ వంటి ఇతర ఆచరణాత్మక రంగాలను స్పృశించారు. దేశీయ కట్టుబాట్ల కారణంగా వీరి మధ్య టెలిఫోనిక్ సంభాషణ జరిగిందని రష్యా సీనియర్ దౌత్యవేత్త తెలిపారు.

చేయూత

## ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అవసరం: మోండల్



తన కమ్యూనిటీ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ ఆవశ్యకతను భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్ జెండర్ జడ్జి జోయితా మోండల్ నొక్కిచెప్పారు. పోలీస్ ఫోర్స్, రైల్వే వంటి విభాగాల్లో వారి ప్రవేశం సమాజ దృక్పథాన్ని మారుస్తుందని, వారి జీవితంలో పురోగతికి సహాయపడుతుందని చెప్పారు. తన కమ్యూనిటీకి దేశంలో తగిన సంఖ్యలో షెల్టర్ హోమ్‌లు అవసరమని మోండల్ అన్నారు. ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడం చాలా ముఖ్యమని, ఉద్యోగం లేకపోతే తమను ఎవరు పోషిస్తారని ప్రశ్నించారు. ఇక్కడ "లిట్ చౌక్" అనే సంస్కృతి, సాహిత్య ఉత్సవానికి హాజరైన తర్వాత మోండల్ విలేకరులతో మాట్లాడారు.

ఆరోపణలు

## సంబల్‌పూర్‌లో శాశ్వత బెంచ్ ఏర్పాటుపై రగడ

సంబల్‌పూర్‌లో ఒరిస్సా హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటుపై నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ (బిజేడీ), ప్రతిపక్ష బీజేపీ ఒకరిపై మరొకరు బురదజల్లే పనిలో నిమగ్నమ య్యాయి. శాశ్వత బెంచ్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పిన సుప్రీంకోర్టు ఖండించింది. పశ్చిమ ఒడిశా రాజకీయ నాడి కేంద్రమైన సంబల్‌పూర్‌లో హైకోర్టు శాశ్వత బెంచ్‌ను ఏర్పాటు చేయాలనే సున్నితమైన అంశంపై బీజేపీ తప్పుదోవ పట్టిస్తోందని, తప్పుడు ప్రచారం చేస్తోందని బిజేడీ ఆరోపించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

> భారత్ నుంచి వచ్చే పర్యాటకులకు దరఖాస్తు చేసిన 15 రోజుల్లోనే సందర్శక వీసాలను అందిస్తున్నాం. సంక్లిష్టమైన అతికొద్ది కేసుల విషయంలో కొంచెం ఎక్కువ సమయం పడుతుంది.
>
> - అలెక్స్ ఎలిస్, బ్రిటన్ హైకమిషనర్





LISTEN

యన్ఆర్ఐ టిడిపి కువైట్ ముస్లిం మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో నారా హమారా టిడిపి హమారా ఆత్మీయ సమావేశంలో కువైట్‌లోని వివిధ ప్రాంతాల నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు హాజరయ్యారు. చంద్రన్నతోనే మైనార్టీ సంక్షేమం అంటూ నినదించారు.

# ఏపీలో ముస్లింల సంక్షేమం చంద్రబాబుతోనే: టిడిపి కువైట్ విభాగం

ఏపీలో జగన్ ప్రభుత్వంలో వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, ముస్లింల సంక్షేమంపై ఎటువంటి పథకాలు అమలు చేయడం లేదని యన్ఆర్ఐ టిడిపి కువైట్ అధ్యక్షులు నాగేంద్ర బాబు ధ్వజమెత్తారు. ఏపీలో ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షులు రావి రాధాకృష్ణ సూచనల మేరకు, యన్ఆర్ఐ టిడిపి కువైట్ ముస్లిం మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో నారా హమారా టిడిపి హమారా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నాగేంద్రబాబు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన మసీదులు, షాదిఖానాలు ఇప్పటికీ పూర్తి చెయ్యలేదని అన్నారు. దీనిపై ఎవరైనా ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బిగుతున్నారని, భౌతిక దాడులు ఎక్కువయ్యాయని చెప్పారు. ఇది ప్రజా ప్రభుత్వామా లేక ప్రజా వ్యతిరేక ప్రభుత్వమా అని ఆవేదన వ్యక్తం చేశారు. యన్ఆర్ఐ టిడిపి కువైట్ ఉపాధ్యక్షుడు షేక్ రహమతుల్లా మాట్లాడుతూ, గత టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన రంజాన్ తోఫా, మైనార్టీ కార్పొరేషన్ రుణాలు, దుకాన్ మకాన్, విదేశీ విద్యాధరణ పథకం, దుల్హన్ పథకం తదితరాలన్నీ నిలిపివేశారని అన్నారు. చంద్రన్న అధికారంలోకి వస్తేనే ముస్లిం సామాజిక వర్గానికి వున్న సమస్యలన్నీ తీరతాయని, మరలా సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందని వివరించారు. యన్ఆర్ఐ టిడిపి కువైట్ అసమా గవర్నరేట్ కో ఆర్డినేటర్ మూస్తాక్ ఖాన్ మాట్లాడుతూ, 1983లో టిడిపి అధికారంలోకి వస్తే, 1985లోనే మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అలాగే, ఉర్దూను రెండో అధికార భాషగా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాక్ ఖాన్, సయ్యద్ రహమత్ అలీ, షేక్ ఖదీర్ బాషా, అబ్దుల్ కరీమ్, సయ్యద్ కరీముల్లా, నదీముల్లా కరీముల్, షేక్ మౌలాలి, ఎమ్ జలీల్ అహమ్మద్, షేక్ మొహమ్మెద్ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధం

## ఉక్రెయిన్‌పై 60 క్షిపణుల ప్రయోగం

రష్యా దళాలు ఉక్రెయిన్ అంతటా కనీసం 60 క్షిపణులు ప్రయోగించాయని, కైవ్‌తో సహా కనీసం నాలుగు నగరాల్లో పేలుళ్లు సంభవించాయని అధికారులు తెలిపారు. మధ్య ఉక్రెయిన్‌లోని నివాస భవనంపై దాడి చేయడంతో ఇద్దరు మరణించారు.



డేంజర్ బెల్స్

## ఏప్రిల్ నాటికి చైనాలో కొవిడ్ గరిష్ఠ కేసులు

ప్రజానిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో చైనా ప్రభుత్వం స్థానికంగా జీరో కొవిడ్ ఆంక్షలను సడలించిన విషయం తెలిసిందే. దీంతో దేశంలో కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నాటికి చైనాలో కరోనా కేసులు గరిష్ఠ స్థాయికి చేరుకుంటాయని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌లోని 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్' అంచనా వేసింది. మరణాల సంఖ్య 3.22 లక్షలకు చేరుకుంటుందని తెలిపింది.

## స్కూల్ సిలబస్‌లో ఖురాన్, పాక్ కోర్టు తిరస్కృతి

పాకిస్థాన్‌లోని ప్రాథమిక, కళాశాల స్థాయి సిలబస్‌లో అనువాదంతో పాటు పవిత్ర ఖురాన్‌ను చేర్చడాన్ని తప్పనిసరి చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను పాకిస్తాన్ ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. విశ్వాసం అనేది ఒక వ్యక్తి వ్యక్తిగత విషయమని, కోర్టు జోక్యం చేసుకోదనే కారణంతో సింధ్ హైకోర్టు తన తీర్పులో పిటిషన్‌ను కొట్టివేసింది.

## 18 నెలల డిటెన్షన్

పెడ్రో కాస్టిల్లోని 18 నెలల పాటు కస్టడీలో ఉంచాలని పెరువియన్ న్యాయమూర్తి సీజర్ శాన్ మార్టిన్ కాస్ట్రో ఆదేశించారు. ఆయనపై తిరుగుబాటు కేసు విచారణకు సమయం కావాలని అధికారులు చేసిన అభ్యర్థనను జడ్జి ఆమోదించారు. హింసాత్మక నిరసనలను శాంతింపజేయడానికి ప్రభుత్వం అత్యవసర పరిస్థితి ప్రకటించింది. కాస్టిల్లో గత వారం శాసనసభ్యులచే అధికారం నుంచి వైదొలగడంతో నిరసనలు చెలరేగాయి.



> ఈ యుద్ధంలో గెలవడం రష్యాకు అంత సులభం కాదు. యుద్ధంలో రష్యా గెలుపా లేక విశ్వ విధ్వంసమో తేలిపోవాలి. ఈ సమస్యకు రెండే రెండు పరిష్కారాలున్నాయని. ఒకటి రష్యా గెలుపుకాగా, రెండోది ప్రపంచనాశనం. ఇప్పటి వరకు ఉక్రెయిన్ తన సామర్థ్యం మించి పోరాడుతుంది.
>
> - అలెగ్జాండర్ డుగిన్

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



మహేశ్‌కు నాకూ గొడవలు రావు. ఏమైనా వచ్చినా పిల్లల విషయంలోనే. పిల్లలు ఏం కావాలన్నా ఆయన్ని అడుగుతారు. ఆయన కాదనరు. నేను నో చెబుతుంటాను. అలా మా మధ్య సరదా వాదనలు జరుగుతాయి"

\- నమ్రత



**2**

2019లో మొదలైన 'భారతీయుడు 2' ఎన్నో అవాంతరాలను దాటుకుని, చిత్రీకరణ జరుపుకొంటోంది. వచ్చే ఏడాది రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ పయత్నిస్తోంది.



## మాస్టర్ చెఫ్‌గా నటించనున్న అనుష్కశెట్టి

'బాహుబలి' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత అనుష్క ఏ సినిమాలోనూ నటించలేదు. 'జాతి రత్నాలు' ఫేమ్ నవీన్ పొలిశెట్టితో ఒక సినిమాకు సైన్ చేసిన జేజమ్మ ఇప్పటివరకు షూటింగ్‌కు మాత్రం హాజరవలేదు. నవీన్, మిగతా ఆర్టిస్టులకు సంబంధించిన సీన్లే చిత్రీకరించారు. కాగా అనుష్క-48 వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ చిత్ర షూటింగ్‌లో జాయిన్ అయినట్లు అనుష్క వెల్లడించింది. ఈ సినిమా మిడిల్ ఏజ్ మహిళ, ఓ యువకుడి మధ్య ప్రేమకథగా తెరకెక్కనుంది. ఇందులో అనుష్క మాస్టర్ చెఫ్ 'అన్విత రవళి శెట్టి' పాత్ర పోషిస్తోంది. ఇక తాజాగా ఈ మూవీ సెట్స్‌లో చేరినట్లుగా తెలిపిన అనుష్క ఈ చిత్రాన్ని త్వరలోనే పూర్తి చేయనున్నట్లు ప్రకటించింది.



## తెలుగు రాష్ట్రాల్లో అవతార్-2 రికార్డ్ కలెక్షన్స్

'అవతార్' మూవీతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి పంచిన జేమ్స్ కామెరూన్ రూపొందించిన మరొక విజువల్ వండర్ 'అవతార్2'. ఆయన అవతార్‌కు సీక్వెల్ ప్రకటించినప్పటి నుంచి సినీ అభిమానులు ఈ చిత్రం కోసం వేయి కళ్లతో ఎదురుచూశారు. ఎట్టకేలకు విడుదలైన సినిమా పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. రిలీజ్‌కు ముందే బాక్సాఫీస్ వద్ద అడ్వాన్స్‌డ్ బుకింగ్స్ ద్వారా దాదాపు రూ.20 కోట్లు కలెక్ట్ చేసింది. ఇక రెండు తెలుగు స్టేట్స్‌లో మొదటిరోజు రూ.10 కోట్ల నెట్ కలెక్ట్ చేసినట్లు ట్రేడ్‌వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతేకాదు ఇండియా వైడ్‌గా ఈ కలెక్షన్లు రూ.35 నుంచి రూ.40 కోట్ల వరకు ఉండొచ్చని చెప్తున్నారు.

# క్రీడలు

భారత్, బంగ్లాదేశ్ మధ్య 2వ టెస్ట్ మ్యాచ్ డిసెంబర్ 22న జరగనుంది.



## నాలుగు వికెట్ల దూరంలో భారత్ విజయం

భారత్-బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టు నాలుగో రోజు ఆట ముగిసింది. టీమ్‌ఇండియా నిర్దేశించిన 513 పరుగుల లక్ష్య ఛేదనలో బంగ్లా ఆట ముగిసేసరికి 102 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 272 పరుగులు చేసింది. రేపు చివరిరోజు బంగ్లా విజయానికి ఇంకా 241 పరుగులు అవసరం కాగా, భారత్ మరో నాలుగు వికెట్లను తీస్తే సరిపోతుంది. ప్రస్తుతం క్రీజ్‌లో షకిబ్ అల్ హసన్ (40బి), మెహిదీ హసన్ మిరాజ్ (9బి) ఉన్నారు. తొలి టెస్టు మ్యాచ్ ఆడుతున్న బంగ్లా ఓపెనర్ జకీర్ హసన్ (100) సెంచరీ కొట్టాడు.

### ఫిఫా వరల్డ్ కప్‌లో నేటి మ్యాచ్‌లు

ఫ్రాన్స్ x అర్జెంటీనా
(రా.8.30 నుంచి)

# ఫిఫా ఫైనల్‌కు రంగం సిద్ధం.. అర్జెంటీనా x ఫ్రాన్స్ అమీతుమీ



ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఫైనల్ పోరుకు ముహూర్తం ఖరారయ్యింది. నేడు ఫ్రాన్స్, అర్జెంటీనా మధ్య ఖతార్‌లోని లుసైల్ స్టేడియంలో టైటిల్ మ్యాచ్ జరగనుంది. అర్జెంటీనా లేదా ఫ్రాన్స్ ఎవరి చేతికి ప్రపంచ ఛాంపియన్ కిరీటం చేరనుంది? లియోనెల్ మెస్సీ లేదా ఎంబాప్పే ఎవరు తమ చరిత్ర మార్చనున్నారు? మరికొద్ది గంటల్లో ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్‌లో ఫ్రాన్స్, అర్జెంటీనా జట్లు తలపడనుండగా ప్రపంచం మొత్తం ఫైనల్ మ్యాచ్ కోసం ఎదురుచూస్తున్నారు. 36 ఏళ్ల కలను నెరవేర్చుకునేందుకు అర్జెంటీనా బరిలోకి దిగుతుండగా, టైటిల్‌ను కాపాడుకునేందుకు ఫ్రాన్స్ బరిలోకి దిగనుంది. లియోనెల్ మెస్సీ టైటిల్‌ను గెలవగలడా లేదా అనే దానిపై అందరి దృష్టి ప్రత్యేకంగా ఉంది. ఈ మ్యాచ్‌ను మెస్సీ, ఎంబాప్పే మధ్య పోరుగా కూడా పలువురు అభివర్ణిస్తున్నారు. ఫ్రాన్స్‌కు చెందిన ఎంబాప్పే ఈ ప్రపంచకప్‌లో అద్భుతంగా రాణించి జట్టును ఫైనల్స్‌కు తీసుకెళ్లాడు. ఈ మ్యాచ్‌ను మెస్సీ, ఎంబాప్పే మధ్య పోటీగా చూడవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. అర్జెంటీనా 1978, 1986లో రెండుసార్లు ప్రపంచకప్‌ను గెలుచుకుంది. కానీ ఆ తర్వాత చాలాసార్లు ఈ ట్రోఫీ దగ్గరికి వచ్చి దూరమైంది. 1990లో కూడా అర్జెంటీనా వరుసగా రెండోసారి ఫైనల్‌కు చేరినా రన్నరప్‌తో సంతృప్తి చెందాల్సి ఉండగా 2014లో అర్జెంటీనా ఫైనల్‌లో ఓడినా మరోసారి చరిత్ర మార్చే అవకాశం వచ్చింది.

> ఫ్యాక్షన్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ ప్రభుత్వం. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఒక రౌడీ. టీడీపీ నేతలపై దాడులు చేస్తే పదవులు ఇస్తున్నారంట. మాచర్ల అంటే పాకిస్థాన్‌కు వెళ్తామన్నట్లు వ్యవహరిస్తున్నారు.
>
> \- బుద్దా వెంకన్న, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి






# జగన్ అండతోనే అరాచకాలు: తెలుగుయువత

సీఎం జగన్ అండతోనే మాచర్లలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆ పార్టీ కార్యకర్తలు అరాచకాలు చేస్తున్నారని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మండిపడ్డారు. రాజంపేటలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ నేత బ్రహ్మారెడ్డి ఇంటికి పెట్టిన నిప్పు కార్యకర్తల గుండెల్లో ఆగ్రహ జ్వాలై మండుతోందన్నారు. ఆ మంటల్లో జగన్ ప్రభుత్వం కాలిపోవటం ఖాయమని హెచ్చరించారు. టీడీపీ నేతల ఇళ్లు తగులబెడుతుంటే ఎస్పీ, డీజీపీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికారం ఉందన్న అహంతో వైసీపీ కార్యకర్తలు గతంలో టీడీపీ కార్యాలయంపై, చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి చేశారని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని తరిమికొడతామని హెచ్చరించారు.





## టిడిపి నాయకులను అంతం చేసేందుకు కుట్ర: చదలవాడ

టిడిపి నాయకులను అంతమొందించేందుకు అధికార పార్టీ నాయకులు కుట్ర చేస్తున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శనివారం గుంటూరు రోడ్డులో టీడీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్లలో జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించారు. చలో మాచర్లకు పిలుపునిచ్చి, శాంతియుతంగా నిరసన తెలిపితే అరెస్ట్ చేశారన్నారు. మాచర్లలో టీడీపీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. పోలీసులు అత్యుత్సాహంతో గృహ నిర్బంధం చేశారని మండిపడ్డారు. మాచర్లలో 30 ఏళ్ళుగా ఫ్యాక్షన్ దాడులను వైసీపీ నాయకులు చేస్తున్నట్లు విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న శాంతిభద్రతల పర్యవేక్షణలో డొల్లతనం మాచర్ల సంఘటనతో మారోమారు బయటపడిందన్నారు. టిడిపి నాయకుల ఇళ్ళు, పార్టీ కార్యాలయానికి నిప్పు పెట్టడం దారుణమన్నారు. దాడులు పై డిజిపి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బాదుడే బాదుడు,ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాలకు ప్రజల నుండి టిడిపికి విపరీతమైన ఆదరణ పెరిగిందన్నారు. ఖచ్చితంగా తగిన మూల్యాన్ని వైసీపీ పార్టీ చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## సంక్షిప్తం

### పర్యటన

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22, 23, 24 తేదీల్లో విజయనగరం జిల్లాలో టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్నారు.

### న్యాయం కోసం

గుంటూరులో ఆదివారం టిడిపి బృంద సభ్యులు డీజీపీని కలిసేందుకు సమాయత్తమవుతున్నారు. మాచర్ల దాడికి సంబంధించి వీడియోలు అందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరనున్నారు.

### జీఎస్టీ సమావేశం

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ మండలి సమావేశం జరిగింది. ఇథనాల్‌పై 18 నుంచి 5 శాతానికి జీఎస్టీ తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జీఎస్టీ ఎగ్గొట్టే సంస్థలకు జరిమానా విధించాలని నిర్ణయించారు.

## ఆగ్రహం

పల్నాడులో నిఘా విభాగం ఏడిజి సీతారామాంజనేయులు, ఎస్పీ రవిశంకర్ రెడ్డి పర్యవేక్షణలో మాచర్లలో విధ్వంసకాండ జరిగిందని మంగళగిరి టిడిపి సమన్వకర్త అబద్ధయ్య ఆరోపించారు. తెలుగుదేశం శ్రేణులు నిర్వహిస్తున్న ప్రదర్శనను వైసిపి రౌడీలు చుట్టుముట్టారని సమాచారం ఇచ్చినా పోలీసులు పట్టించుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



LISTEN

పేదల కోసం నిర్మించిన టిడ్కో గృహాలను వైసిపి ప్రభుత్వం నిలిపివేయడంపై మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు 'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో ఆవేదన వ్యక్తం చేశారు.

## పిలుపు

### అదుపు తప్పిన శాంతి భద్రతలు: ఎమ్మెల్సీ బీటీ



రాష్ట్రంలో అదుపు తప్పిన శాంతి భద్రతలకు మాచర్ల ఘటన నిదర్శనమని టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. వైసీపీ కోసం, వైసీపీ కొరకు ఏపీ పోలీస్ పని చేస్తుందని విమర్శించారు. జగన్ పాలన అంతా హత్యలు, అరాచకాలే అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజంపై కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. వైసీపీని ప్రజలు ఓడించి సమాధి కడతారని దుయ్యబట్టారు.

## అరాచకం

### హింసకు ప్రభుత్వ ప్రోత్సాహం: ప్రణవ్ గోపాల్

ఏపీలో ప్రభుత్వ ప్రోత్సహంతోనే హింస సాగుతోందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ విమర్శించారు. ఇందుకు మాచర్లలో జరిగిన ఘటనే నిదర్శనమని అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో ఇంటెలిజెన్స్ చీఫ్ పర్యవేక్షణలోనే విధ్వంసకాండ కొనసాగిందని ఆరోపించారు. స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజంపై కేంద్రం జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.